



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి : 04 సంచిక : 538 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 30- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/




## లింక్ రోడ్ల నిర్మాణ పనులలో వేగం పెంచండి : అధికారులకు సిఎం ఆదేశం

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. 2లో

# మరో 48 గంటల్లో..
# డేంజర్ బెల్స్

**41 డిగ్రీలు దాటుతున్న టెంపరేచర్లు**

- అకాల వర్షంతో కాస్త పది రోజులుగా రిలీఫ్
- మళ్లీ ఎండలతో దారెత్తిస్తున్న సూరీడు
- మధ్యాహ్నం వేళ తట్టుకోలేనంత ఎండవేడిమి
- రాత్రి వేళ ఊపిరిసలపని వ్యని ఉక్కపోత
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో మరింత ఎక్కువ
- గుర్రంపోడులో అత్యధిక ఉష్ణోగ్రతలు
- ఆ 36 ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్
- జాగ్రత్తగా ఉండాలన్న వాతావరణ శాఖ





## ఎవరిపైనా హిందీని బలవంతంగా రుద్దం :కిషన్ రెడ్డి

న్యూ ఢిల్లీ : దక్షిణ భారతదేశంలో ఎవరిపైనా హిందీని రుద్దలేదని అన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. తాను దక్షిణ భారతదేశానికి చెందినవాడిని కానీ హిందీ మాట్లాడటానికి ప్రయత్నిస్తానని పేర్కొన్నారు తాను హిందీ చదవలేదని, కానీ హిందీ నేర్చుకున్నానని చెప్పారు. 2లో

# తెలంగాణ పవర్ ఫుల్

### విరామం లేకుండా విద్యుత్ సప్లయ్



**– డిప్యూటీ సీఎం భట్టి**

విరామం లేకుండా విద్యుత్ సప్లయ్
విద్యుత్ వనరుల విస్తరణలో తెలంగాణ ముందడుగు
గ్రీన్ పవర్ లక్ష్యసాధనలో హిమాచల్ ప్రదేశ్‌తో ఎంవోయూ
పెరిగిన డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ కోసం ఒప్పందాలు
జల విద్యుత్‌తో విశ్వసనీయత, ఆర్థికంగా ఎంతో మేలు
స్పష్టం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,

హైదరాబాద్ : తెలంగాణలో వేగంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, విద్యుత్ వనరుల విస్తరణకు, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో 520 మెగావాట్ల హైడల్ విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 2లో



## తెలంగాణ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## వాకర్స్ తో మాటామంతీ చిరు బండి వద్ద అల్పాహారం

నల్లగొండ, ప్రతినిధి : ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం నల్లగొండ పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. వేకువజామునే లేచి ఆయన పట్టణంలోని మార్నింగ్ వాకర్స్ తో కలిసి నడిచి మాటా మంతీ గడిపారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2లో



## బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలి : ఎమ్మెల్సీ కవిత

రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీలు సమాధానం చెప్పాలన్నారు. 2లో

# సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ముఖ్య ధ్యేయం: శ్రీధర్ బాబు



2లో



## హైదరాబాద్ లో కాల్పుల కలకలం..

హైదరాబాద్ : గుడిమల్కాపూర్‌లోని కింగ్స్ ప్యాలెస్‌లో నిర్వహించిన ఆనం మీర్జా ఎక్స్‌పోలో కాల్పుల కలకలం రేగింది . ఓ వ్యక్తి ఉన్నట్టుండి కాల్పులు జరిపిన ఘటన నేటి మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గుడి మల్కాపూర్ లోని ఓ ఎక్స్‌పో లో కాల్పుల మోత మోగింది. 2లో

# తెలంగాణకు ఫుల్ 'పవర్' – డిప్యూటీ సీఎం భట్టి

విరామం లేకుండా విద్యుత్ సప్లయ్
విద్యుత్ వనరుల విస్తరణలో తెలంగాణ ముందడుగు
గ్రీన్ పవర్ లక్ష్యసాధనలో హిమాచల్ ప్రదేశ్‌తో ఎంవోయూ
పెరిగిన డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ కోసం ఒప్పందాలు
జల విద్యుత్‌తో విశ్వసనీయత, ఆర్థికంగా ఎంతో మేలు
స్పష్టం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,

హైదరాబాద్ : తెలంగాణలో వేగంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, విద్యుత్ వనరుల విస్తరణకు, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో 520 మెగావాట్ల హైడల్ విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కు, ఆ రాష్ట్ర అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు భద్రతను పెంచుకునే అంశానికి కట్టుబడి ఉందన్నారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ప్రతిపాదిత ప్రాజెక్టులు సెలి (400 మెగావాట్లు), మేయర్ (120 మెగావాట్లు)స్వచ్ఛమైన, ఆర్థికంగా మేలైన, విశ్వసనీయమైన విద్యుత్తు ను పొందడంలో ఉపకరిస్తాయని అభివర్ణించారు. జల విద్యుత్తు అత్యంత విశ్వసనీయమైన గ్రీన్ పవర్. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు హైడల్ పవర్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుంది, అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉండగా హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తుందని వివరించారు.

**జలవనరులకు కొదవలేని హిమాచల్‌ప్రదేశ్..**

హిమాచల్ ప్రదేశ్ హిమాలయ పరివాహక నదులతో నిండి ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9నుంచి 10 నెలల పాటు నిరంతరం హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. హిమాచల్ తో పోలిస్తే దక్షిణ భారతదేశ నదులపై హై డల్ విద్యుత్ ఉత్పత్తి కాలం పరిమితంగా ఉంటుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రభుత్వం హిమాచల్ ప్రదేశ్ సహజ వనరులను వినియోగించుకుని తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, నమ్మకమైన, పర్యావరణ హిత విద్యుత్ అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ ఒప్పందం ముందుకు తీసుకెళుతుందన్నారు.

**నామినేషన్ విధానంలో చేపట్టిన జెన్‌కో..**

ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్కో నామినేషన్ విధానంలో చేపడుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ పవర్ వాటాను పెంచేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. భారతదేశ విద్యుత్ రంగంలో, అంతర్రాష్ట్ర సహకారానికి హిమాచల్ ఒప్పందం గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో తోడ్పాటును అందించడమే కాకుండా హిమాచల్ ప్రదేశ్ హైడ్రో ఎలక్ట్రిక్ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సహాయపడుతుందన్నారు. ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకి, జెన్కో హైడల్ డైరెక్టర్ సచ్చిదానంద, హిమాచల్ ప్రదేశ్ ఎనర్జీ డైరెక్టర్ రాకేష్ ప్రజాపతి, హిమాచల్ ప్రదేశ్ స్పెషల్ సెక్రటరీ ఎనర్జీ అరిందం చౌదరి పాల్గొన్నారు.

## ఎవరిపైనా హిందీని బలవంతంగా రుద్దం :కిషన్ రెడ్డి

న్యూ ఢిల్లీ : దక్షిణ భారతదేశంలో ఎవరిపైనా హిందీని రుద్దలేదని అన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. తాను దక్షిణ భారతదేశానికి చెందినవాడిని కానీ హిందీ మాట్లాడటానికి ప్రయత్నిస్తానని పేర్కొన్నారు%ౌ% తాను హిందీ చదవలేదని, కానీ హిందీ నేర్చుకున్నానని చెప్పారు. కొత్తఢిల్లీలో ఒక ప్రైవేటు టి వి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల మోడీ ప్రభుత్వంలో, ప్రతి ఒక్కరూ హిందీ నేర్చుకోవాలని కోరారే తప్పా ఎప్పుడూ తప్పనిసరి చేయలేదని గుర్తు చేశారు..ఈ విషయాన్ని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటి వరకు హిందీని వ్యతిరేకిస్తున్న వారు అర్థం చేసుకోవాల్సిందిగా కిషన్ రెడ్డి సూచించారు. కాగా హిందీని తమపై బలవంతంగా రుద్దుతున్నారంటూ తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ విమర్శలు చేసిన విషయం తెలిసిందే. తమిళనాడుతో పాటు మరికొన్ని సౌత్ స్టేట్స్ కూడా హిందీపై తమ వ్యతిరేకతను కొన్ని సందర్భాల్లో వెల్లడించాయి.

అలాగే ఎన్నికల సమయంలో బీజేపీ ఇచ్చిన హామీలపై కూడా కిషన్ రెడ్డి స్పందించారు. మేం ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత మాదే అని అన్నారు. అలాగే కొన్ని రాష్ట్రాల్లో ఇతర పార్టీ ప్రభుత్వాలు గ్యారంటీలు ఇచ్చి, నిధులు కేంద్రం ఇవ్వాలంటే ఎలా అని ప్రశ్నించారు. కాగా, ఇతర పార్టీల్లో తదుపరి అధ్యక్షుడు ఎవరో చెప్పొచ్చని, కానీ బీజేపీలో అలా కాదు.. జేపీ నడ్డా తర్వాత.. అధ్యక్షుడు ఎవరో దేవుడు కూడా చెప్పలేడంటూ కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## మండుతున్న ఎండలు..

మార్చి చివరి నాటికే పగటి ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయి. పలు జిల్లాల్లో భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సగటున 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ఏపీలో సాధారణం కంటే 4 డిగ్రీల వరకు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఏపీలోని 150కి పైగా మండలాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని ఐఎండీ తెలిపింది. హీట్ వేవ్స్ కారణంగా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని వివరించింది. కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు తెలిపింది. ఎస్.కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టువెల్ల డించింది. కోస్గి, మిళియాపుట్టు, తాడిమర్రి, సబ్బవరం, వీరఘట్టంలో 41 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొంది. గుంతకల్లు, గోపాలపురం, తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, మచిలీపట్నం, నరసరావుపేట, ఏలూరులో 40 డిగ్రీల వేడిమి నమోదైనట్టు ఐఎండీ వివరించింది.

# లింక్ రోడ్ల నిర్మాణ పనులలో వేగం పెంచండి : అధికారులకు సిఎం ఆదేశం

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ పరిధిలో 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలు, విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలని అధికారులకు సూచించారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని చెప్పారు.

ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ముఖ్య ధ్యేయం: శ్రీధర్ బాబు

మంథని :. శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ%ౌ% ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డీఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులలో జవాబుదారీతనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామన్నారు. చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.మండల కేంద్రాల్లో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం సౌకర్యం ప్రతిరోజూ వేలాది మంది మహిళలు వినియోగించు కుంటున్నారన్నారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రూ.500ల బోనస్ అందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామన్నారు. రైతులకు ఒక గింజ కూడా తాళ్ళు కట్ చేయకుండా మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేశామన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మంథనిలో డివిజన్ కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు, రూ.30లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని ఇంచార్జి తహసీల్దార్ గిరి, తహసీల్దార్ లు ఎస్ఈపి ఆర్ కే చక్రవర్తి, ఈఈ పి పి ఆర్.గిరీష్ బాబు, డి ఈ.నవీన్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్టిఏ మెంబర్ సురేష్, మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బానయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, సీనియర్ నాయకులు శశభూషణ్ కాచే, ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, సీనియర్ నాయకులు కుడుదుల వెంకన్న, గోటికారి కిషన్ జి, ఒడ్నాల శ్రీనివాస్, యువజన మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు ఎరుకల ప్రవీణ్, ఆకుల కిరణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ తో మాటామంతీ చిరు బండి వద్ద అల్పాహారం

నల్లగొండ, ప్రతినిధి : ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం నల్లగొండ పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. వేకువజామునే లేచి ఆయన పట్టణంలోని మార్నింగ్ వాకర్స్ తో కలిసి నడిచి మాటా మంతీ గడిపారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రామగిరి సెంటర్ లో రోడ్డు పక్కన సువర్ణ అనే మహిళ బండి వద్ద కోమటిరెడ్డి తన అనుచరులతో కలిసి టిఫిన్ చేశారు. తనకు ఇల్లు లేదని, ఉన్న కొద్దిపాటి భూమిపై కిరికిరి ఉండడంతో అధికారులు న్యాయం చేయడం లేదని ఆమె మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన మంత్రి అక్కడే ఉన్న ఎమ్మార్వోను పిలిచి సువర్ణ భూమి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి శేషమ్మ గూడెం సమీపంలోని సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు.నెలరోజుల్లో ఎస్టీపీని పూర్తి చేయాలి

నెలలోపు ఎస్టీపీ ని పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నల్గొండ పట్టణంలో సుమారు 80 శాతం ఇండ్లు 20 ఏళ్ల కింద సీవరేజ్ ట్రీట్ మెంట్ కు అనుసంధానం చేశారని . మంత్రి చెప్పారు.2014లో రూ. 38 కోట్లతో ఎస్టీపీ మంజూరైనప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేశ్వర కాలనీ ,రాఘవేంద్ర కాలనీ అన్నింటికీ ఎస్టీపీ కనెక్షన్లు ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న 25 ,30 రోజుల్లో ఎస్టీపీని పూర్తి చేయాలని మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులను, పబ్లిక్ హెల్త్ అధికారులను ఆయన ఆదేశించారు. సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ పూర్తి చేసి చుట్టూ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. నర్సప్ప గూడ వద్ద అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మరో ఎస్టీపీ నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు.ప్రజలు ఇబ్బందులు పడే పనిని తానెప్పుడు చేయబోనని చెప్పారు. జిల్లా కలెక్టర్ తో పాటు, ప్రత్యేక అధికారి స్పెషల్ ఇంట్రెస్ట్ తో ఎస్టీపీ నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంక,టేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబు అహ్మద్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ప్రజలందరికీ మేలు జరుగాలని కేసీఆర్ ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు ఉగాది గొప్ప పర్వదిమనన్నారు. సమృద్ధిగా పంటలు పండేలా ప్రజలను దీవించాలని ప్రకృతి మాతను కేసీఆర్ ప్రార్థించారు. రైతులు తమ వ్యవసాయ పనులను ఉగాది నుంచి కొత్తగా ప్రారంభిస్తారని.. వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందని చెప్పారు.

ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో.. ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ.. ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని.. అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలన్నారు. రైతన్నల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రరభుత్వాలు కార్యాచరణ చేపట్టాలన్నారు. ఉగాది పచ్చడిలాగే జీవితంలో షడ్రుచులను ఆస్వాదించాలన్నారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని బీఆర్ఎస్ అధినేత ఆకాంక్షించారు.

## బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలి : ఎమ్మెల్సీ కవిత



రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీలు సమాధానం చెప్పాలన్నారు. కామారెడ్డిలో యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశానికి కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. బీసీల బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించేలా బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. అదే కాంగ్రెస్ చేసిన సర్వే ద్వారా బీసీల జనాభాను తగ్గించి, ఓసీల జనాభాను పెంచారని ఆరోపించారు. గ్రామాల వారీగా, కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని నిలదీశారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంతవరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదని అన్నారు.

# స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**



అక్షర విజేత ఖమ్మం:

జిల్లా ప్రజలకు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు, తీపి చేదు కలిసిందే జీవితం, కష్టం, సుఖం తెలిసిందే జీవితం. అట్టి మీ జీవితంలో ఈ ఉగాది మరెన్నో ఆనందోత్సవాలను ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటూ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.

# సాహెబ్ గూడ దగ్గర బిడ్జి నిర్మాణం, రోడ్ వేడెల్పు వెంటనే చేపట్టాలి.

**-మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బంగారిగళ్ళ మహేందర్.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అసెంబ్లీ కమిటీ తరుపున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కోశాధికారి ఆదిబట్ల మున్సిపాలిటీ స్పెషల్ ఇంచార్జ్ బంగరిగళ్ళ మహేందర్ అధ్యక్షతన సాహెబ్ గూడ దగ్గర బిడ్జి నిర్మాణం, రోడ్ వేడెల్పు గురించి శనివారం ఆదిబట్ల మున్సిపాలిటీ కమిషనర్ బాలకృష్ణ నీ కలసి వినతి పత్రం అందించారు. సాగర్ హైవే నుంచి మంగల్ పల్లి వెళ్ళే దారిలో కొంగర కలాన్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ వరకు సాహెబ్ గూడ మార్గ మధ్యలో బిడ్జి కూలిపోయింది. గత రెండు సంవత్సరాల నుంచి ఇదే విధంగా ఉంది, రెండు పెద్ద వెహికిల్, ఒక పెద్ద వెహికిల్ చిన్న వెహికిల్ కూడ ఎదురు ఎదురుగా ప్రయాణించే విధంగా రోడ్డు వెడల్పుగా లేదు ప్రయాణికులు ఆగి ప్రయాణించాల్సి వస్తుంది గత నెల రోజుల క్రితం కొంగరకలాన్ చెందిన వ్యక్తికి ప్రమాదం జరిగింది. ఇంకా ప్రమాదాలు జరగక ముందే ప్రజా శ్రేయస్సు దృష్ట్యా కూలిపోయిన బ్రిడ్జిని, రోడ్డును వెడల్పుగా చేయవలసిన అవసరం ఉంది కావున వెంటనే తగు చర్యలు తీసుకొని మారమ్మత్తులు చేయగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నగళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సైన్సు,హేతువాదం పత్రిక సంపాదకుడు,ఐ వి కి ఘన నివాళి

అక్షర విజేత ఖమ్మం:



ఖమ్మం రోటరీనగర్ లో మరణించిన సైన్స్ – హేతువాదం పత్రిక సంపాదకుడు ఇంటి వెంకటేశ్వరరావు కు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఐవిగా పిలువబడే ఇంటి వెంకటేశ్వర రావు (70)శనివారం రోజు అనారోగ్యం తో మృతి చెందారు.ఆయనకు బార్య,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.గత పదేళ్ళుగా మూఢ నమ్మకాలు కు వ్యతిరేకంగా పనిచేస్తూ హేతువాద ఉద్యమం నడుపుతున్నారు.సైన్స్–హేతువాదం పత్రిక సంపాదకులు గా ఒక దశాబ్దకాలంగాపనిచేశారు.అభ్యుదయవాదిగాపేరుంది.ఆయనబౌతికఖాయం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఖమ్మం కు అందజేశారు.ఆయనకు సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఆమ్ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా అద్యక్షులు స్వర్ణ సుబ్బారావు ప్రముఖ రచయితలు ఎన్.తిర్మల్,బుగ్గవీటి శ్రీధర్,రౌతు రవి,బివి రాఘవులు, కన్నెబోయిన అంజయ్య,బిసి సంఘం నాయకులు పాల్వంచ రామారావు, సిపిఎం నాయకులు జట్ల ఆనందరావు, జర్నలిస్టు రవి, శ్రీనివాస్ తదితరులు ఐవి భౌతిక కాయం సందర్శించి నివాళులు అర్పించారు.



## దేవరకొండ పట్టణంలో మైనర్లకు బైకులు ఇవ్వకూడదు సీఐ.

అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి



దేవరకొండ పట్టణంలో తల్లిదండ్రులు మైనర్లకు బైకులు ఇవ్వకూడదని సీఐ నరసింహులు తెలిపారు. పోలీసుల స్పెషల్ డ్రైవ్లో మైనర్లు బైకులపై తిరుగుతూ, త్రిబుల్ రైడింగ్, శబ్దాలు చేస్తూ పట్టుబడ్డ మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వేసవి సెలవులలో యువకులు కాలువలు, వ్యవసాయ బావుల వద్ద, చెరువులలో ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ప్రకృతి పండుగ ఉగాది.





**-శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది.**

**-షడ్రుచుల సమ్మేళనం 'ఉగాది'- పురాణాల ప్రకారం పండుగ విశిష్టత ఇదే ఉగాది పచ్చడి.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

తెలుగువారికి ఎంతో ఇష్టమైన ఉగాది పండుగకు ఆ పేరెలా వచ్చిందో తెలుసా? ఉగాది పండుగ జరుపుకోవడం వెనుక ఉన్న పురాణ కథను ఎప్పుడైనా విన్నారా? ఉగాది రోజు మాత్రమే చేసే ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం విశిష్టతను గురించి తెలుసుకుందాం… 'యుగానికి ఆది' – ఉగాది. ఉగాది అంటే యుగానికి ఆది అని అర్థం. అందుకే ఈ పండుగకు యుగంఆది యుగాది లేదా ఉగాది అని పేరు వచ్చింది. తెలుగు పంచాంగం ప్రకారం వచ్చే చైత్ర శుద్ధ పాడ్యమి నాడు కృత యుగం ప్రారంభమైంది కాబట్టి ఆనాటి నుంచి చైత్రశుద్ధ పాడ్యమి రోజున మనం ఉగాదిగా జరుపుకుంటాం. కాలక్రమేణా అదే ఉగాది పండుగ అయింది. ఉగాది పండుగ వెనుక ఉన్న పురాణ గాథ శ్రీ మహావిష్ణువు వేదాలను అపహరించిన సోమకుని వధించి ఆ వేదాలను బ్రహ్మ దేవునికి అప్పగించిన శుభ తరుణాన్ని పురస్కరించుకొని విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చిందని పురాణప్రతీతి. సృష్టికి ఆది ఉగాది అలాగే చైత్ర శుక్ల పాడ్యమి నాడు ఈ విశాల విశ్వాన్ని బ్రహ్మ దేవుడు సృష్టించాడు కాబట్టి బ్రహ్మ సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా పెద్దలు అంటారు. ప్రకృతి పండుగ ఉగాది పండుగ వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే ఈ ఉగాది పండుగ ప్రధానంగా ప్రకృతి పండుగ. శిశిరంలో ఆకులు రాలిపోయి మోడుగా మారిన చెట్లన్నీ వసంతం రాగానే కొత్త చిగుళ్లు తొడిగి ప్రపంచమంతా పచ్చగా మారి ప్రకృతి కాంత పరవశించే సమయంలో జరుపుకునే పండుగ ఈ ఉగాది.

**ఉగాది పండుగ శోభ.**

ఉగాది పండుగ రోజు వేకువనే నిద్ర లేచి అభ్యంగన స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించాలి. మామిడి తోరణాలు, పూల మాలలతో ఇంటి గుమ్మాలను అలంకరించాలి. పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని గణపతి, లక్ష్మీదేవిని, ఇష్టదైవాన్ని, కుల దైవాన్ని ప్రతిష్ఠించుకోవాలి. దీపారాధన చేసి అష్టోత్తర శతనామాలతో ఇష్టదైవాన్ని పూజించాలి. ఈసారి ఉగాది ఆదివారం వచ్చింది కాబట్టి ఈ రోజు సూర్యునికి అర్ఘ్యం ఇవ్వడం, ఆదిత్య హృదయం పారాయణ చేయడం వలన మంచి ఆరోగ్యం చేకూరుతుందని విశ్వాసం.

**షడ్రుచుల ఉగాది పచ్చడిలో అంతరార్థం.**

ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి. తీపి, కారం, చేదు, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది పచ్చడి. ఇందులో తీపి కోసం బెల్లం, వగరు కోసం అప్పుడే వస్తున్న లేత మామిడి పిందెలు, పులుపు కోసం చింతపండు, రుచి కోసం ఉప్పు, చేదు కోసం లేత వేప పువ్వులు, కారం కోసం పచ్చి మిరపకాయలు వేసి ఈ ఉగాది పచ్చడిని తయారు చేస్తారు. ఇలా పచ్చడి చేసుకోవడం వెనుక గల అంతరార్థం ఏమిటంటే ఈ సంవత్సరమంతా మన జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరించగల స్థిత ప్రజ్ఞతను సాధించడమే! ఉగాది పచ్చడిని దేవుని వద్ద ఉంచి పూజ చేసి, పిండి వంటలు, మహా నైవేద్యం సమర్పించాలి. అనంతరం కుటుంబ సభ్యులంతా మొదటగా ఉగాది పచ్చడి స్వీకరించాలి. అనంతరం బంధుమిత్రులతో కలిసి విందు భోజనాన్ని ఆరగించాలి.ఉగాది పచ్చడిలోని శాస్త్రీయత

మన పండుగలు, ఆచారాలు సంప్రదాయాల వెనుక ఎంతో శాస్త్రీయత దాగి ఉంటుంది. ఆరోగ్యపరంగా చూస్తే వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే కొన్ని రకాల వ్యాధులకు విరుగుడు ఈ వేపపువ్వు వేసి చేసిన ఉగాది పచ్చడి. వసంత ఋతువుకు శోభనిచ్చే కోకిల గానం మామిడి చెట్టుకు కొత్తగా వస్తున్న మావి చిగురులు తిని కమ్మగా గానం చేసే కోయిల గానం వసంత ఋతువు ఆరంభాన్ని తెలుపుతుంది.

**సకల పాపహరణం పంచాంగ శ్రవణం.**

ఇక ఉగాది సాయంత్రం తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆలయాల్లో పంచాంగ శ్రవణం కన్నుల పండుగగా జరుగుతుంది. పంచాంగ శ్రవణం ద్వారా నూతన సంవత్సరంలో గ్రహగతులు ఎలా ఉన్నాయి, దేశంలో పంటలు ఎలా పండుతాయి, వర్షాలు ఎలా కురుస్తాయి, దేశంలో యుద్ధాలు వంటివి జరిగే అవకాశాలు ఉన్నాయా వంటివి తెలుసుకోగలుగుతాం. అలాగే మన వ్యక్తిగత గోచార ఫలితాలు, గ్రహగతులు వంటి విషయాలను కూడా తెలుసుకోగలుగుతాం. ఇలా తెలుసుకోవడం వలన ఏవైనా గ్రహాలకు పరిహారం చేయించాల్సి వచ్చినా ముందుగా చేయించుకోవడం వల్ల గ్రహగతుల వలన కలిగే బాధల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఆకట్టుకునే కవి సమ్మేళనం

ఇక మన తెలుగు రాష్ట్రాలలో ఉగాది పండుగ రోజు సాయంత్రం కవి సమ్మేళనం అద్భుతంగా జరుగుతుంది. ఈ రోజున కవులను, పండితులను ప్రభుత్వం వారు తగు రీతిలో సత్కరిస్తారు. ఇక అష్టావధానం, శతావధానం, సహస్రావధానం వంటి కార్యక్రమాలు కూడా కన్నుల పండుగగా, వీనులవిందుగా జరుగుతాయి. శ్రీనివాసుని సన్నిధిలో కొలువు తిరుమల శ్రీనివాసుని ఆలయంలో ఈరోజు ఉగాది కొలువును ప్రత్యేకంగా నిర్వహిస్తారు. పండుగలు, సంప్రదాయాలు మర్చిపోవద్దు పండుగలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు. అంతేకాదు పండుగ పది గండాలను పోగొడుతుందని పెద్దలు అంటారు. మనకు ఉన్నంతలో ప్రతి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ద్వారా మన పిల్లలకు ఏ పండుగ ఎలా జరుపుకోవాలో తెలపాలి. మన భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను భద్రంగా అందించాలి.

**ఉగాది పూజ ఎలా చేయాలి..?**

ఈ ఉగాది నుంచి మనకు కొత్త సంవత్సరం ప్రారంభం! ఇవాళ నియమానుసారంగా దైవారాధన చేస్తే, ఏడాది అంతా శుభప్రదంగా, ఎలాంటి ఇబ్బందులూ లేకుండా గడుస్తుందన్న నమ్మకంతో, ఈ ఒక్క రోజే కాదు, ఏడాదంతా సత్ప్రవర్తనతో మెలుగుతామని సంకల్పం చేసుకోవాలి. తెల్లారకముందే, వీలైతే బ్రాహ్మీ ముహూర్తంలో నిద్రలేవాలి. అభ్యంగన స్నానం చేసి, శుచిగా భగవదారాధన చేయాలి. పూజకు ముందే గడపలో ముగ్గులు పెట్టాలి, గుమ్మాలకు మామిడి ఆకుల తోరణాలు కట్టాలి, పూజా మందిరాన్ని పుష్పాలతో అలంకరించాలి, ఆవు నెయ్యితో దీపం వెలిగించాలి.మీ ఇష్టదైవానికి పూజ చేసి, ఉగాది పచ్చడిని, పిండి వంటలనూ నివేదన చేయాలి. ఉగాది నుంచి వసంత నవరాత్రులు ప్రారంభమవుతాయి. ఈ తొమ్మిది రోజుల్లో అమ్మవారిని, శ్రీరాముడిని పూజిస్తే సత్ఫలితాలు ఉంటాయి. పూజ తరువాత పంచాంగ పఠనం, లేదా శ్రవణం చేయడం, తరువాత ఆలయానికి వెళ్ళి దైవ దర్శనం చేసుకోవడం అనవాయితీ. ఈ ఉగాది అందరి ఇంట ఆనందాలు నింపాలని కోరుకుంటూ మరోసారి అందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

# తెలంగాణ జూనియర్ రెడ్ క్రాస్ జాతీయ స్థాయిలో ప్రతిభను చాటింది






అక్షరవిజేత,కంగ్టి :

భువనేశ్వర్, ఒడిషా: తెలంగాణ జూనియర్ రెడ్ క్రాస్ (జె ర్ సి )సభ్యులు భువనేశ్వర్, ఒడిషాలో మార్చి 24, 2025 నుండి మార్చి 2, 2025 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి శిక్షణా శిబిరం లో అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ శిబిరంలో పాల్గొన్న తెలంగాణ జేఆర్సీ వాలంటీర్లు అనేక విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ పలు అవార్డులను గెలుచుకోవడం గర్వకారణం.

గెలుచుకున్న ముఖ్య పురస్కారాలు

ఉత్తమ క్రమశిక్షణ గల బృందం

ఉత్తమ క్యాంపర్ : పి. వాసవి

1వ స్థానం – 1-ప్రశ్న సమాధాన పోటీ

2వ స్థానం – సాధారణ పరిజ్ఞానం

3వ స్థానం – వ్యాస రచన

3వ స్థానం – ప్రసంగం

3వ స్థానం – సైబర్ క్రైమ్ క్విజ్

ఈ విజయాలు జేఆర్సీ సభ్యుల కృషి, పట్టుదల, మరియు సాంకేతిక పరిజ్ఞానంను ప్రతిబింబిస్తున్నాయి.

పుట్నాల అన్నందుకు కుమార్ ప్రత్యేక ప్రతిభ

కంగ్టి మండలం తడ్కల్ గ్రామానికి చెందిన పుట్నాల ఆనంద్ కుమార్ మరియు బ్లూ బెల్స్ (9వ తరగతి) విద్యార్థిని వాసవి అఖిల భారత స్థాయిలో 2వ ప్రైజ్ గెలుచుకోవడం విశేషంగా నిలిచింది. దేశవ్యాప్తంగా అనేక మంది విద్యార్థులతో పోటీపడి ఈ గౌరవాన్ని సాధించడం నిజంగా గొప్ప విషయం.

మార్గదర్శకులకు ప్రత్యేక కృతజ్ఞతలు

ఈ విజయాల వెనుక ఉన్న మార్గదర్శకురాలు మంగళం గారు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయాలి. ఆమె మార్గదర్శకత్వం, ప్రోత్సాహం లేకుండా ఈ స్థాయిలో విజయం సాధించడం సాధ్యం కాదు.

డా. సంజీవ రెడ్డి ఎం, స్టేట్ ఎం సి మెంబర్ %ఉ% స్టేట్ (జె ర్ సి) మెంబర్, విజేతలను అభినందిస్తూ, "ఈ శిబిరం విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలను, క్రమశిక్షణను, సేవా భావాన్ని పెంపొందించేందుకు గొప్ప వేదిక" అని అన్నారు.

తెలంగాణ జేఆర్సీకి హృదయపూర్వక అభినందనలు

తెలంగాణ జేఆర్సీ సభ్యులు జాతీయ స్థాయిలో సత్తా చాటిన ఈ విజయాలు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచాయి. వీరి కృషి, పట్టుదల, అంకితభావం భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించడానికి దోహదపడుతాయి.

# కంగ్టి తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలి: జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు గణపతి

అక్షరవిజేత,కంగ్టి :

నారాయణఖేడ్: కంగ్టి తహసిల్దార్ కార్యాలయంలో రిపోర్టర్లను అనుమతించరాదని పోస్టర్ అతికించిన ఘటనపై జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు గణపతి తీవ్రంగా స్పందించారు. శుక్రవారం నారాయణఖేడ్‌లో మాట్లాడిన ఆయన, రాజ్యాంగానికి నాలుగో స్తంభంగా పరిగణించబడే మీడియాను అణగదొక్కే ఈ చర్యను ఖండించారు.జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వారని, వారికి ఆఫీస్‌లో ప్రవేశం నిరోధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. పై అధికారులు వెంటనే స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సత్యాన్ని నిర్భయంగా వెలుగులోకి తెచ్చే పాత్రికేయులను అవమానించడం తగదని, మీడియా హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నర్సింలు గణపతి స్పష్టం చేశారు. ఈ ఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.







# అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు ముందుగా చేరాలి





**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.**

**-ఖమ్మం కార్పొరేషన్, రఘునాధపాలెం మండలంలో పర్యటించి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల.**

అక్షర విజేత ఖమ్మం కార్పొరేషన్ :

ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ముందుగా పేదలకు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శనివారం మంత్రి, ఖమ్మం కార్పొరేషన్, రఘునాధపాలెం మండలంలో పర్యటించి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరాం హిల్స్ లో టి.యు.ఎఫ్.ఐ.డి. సి. నిధులు కోటి రూపాయలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రఘునాథ పాలెం మండలం వి.వి. పాలెంలో వివి పాలెం ఎన్.ఎస్.పి. కెనాల్ నుండి ఇల్లందు - వైరా బైపాస్ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వివి పాలెం గ్రామం ఎస్.సి. కాలనీ నందు సి.ఆర్.ఆర్. నిధులు 60 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుమాట్లాడుతూఖమ్మం ప్రజల ఆశీర్వాదంతో అవకాశం మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగు తుందని అన్నారు. అభివృద్ధి పనులలో ప్రజల సహకారం అవసరమని, ఐఏఎస్ అధికారి మున్సిపల్ కమీషనర్ గా ఉన్నారని, ఆయనతో మనం మరిన్ని కార్యక్రమాలు చేయించుకోవాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో మంచినీటి సరఫరా పథకానికి మరో 220 కోట్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైయినేజి వ్యవస్థ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ నివేదిక పంపామని అన్నారు. ఖమ్మం నగరం చుట్టు చేపట్టిన జాతీయ రహదారులు పూర్తి చేసుకుంటే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని మంత్రి తెలిపారు.అర్హులకు భూ పట్టాలను ఆర్డిఓతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించు కోవాలని అన్నారు. ఎన్టీఆర్ హాయంలో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించామని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి పనులను మండల అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మొదటి దశలో పేదలను ఎంపిక చేసి ఇండ్లు, ఇంటి పట్టాలు అందించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, దశల వారీగా అర్హులందరికీ అందిస్తామని అన్నారు. శ్రీరామ్ హిల్స్ లో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్ అభివృద్ధి కోసం 10 కోట్ల నిధులు మంజూరు చేశామని, వారం రోజులలో ఈ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్, ఇండోర్ టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ స్టేడియం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సర్కిల్ లో నగరానికి ఆకర్షణీయంగా క్లాక్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు పారిశుధ్య నిర్వహణ, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ప్రజలు కూడా సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని, పారిశుధ్య నిర్వహణలో తమ వంతు పాత్ర పోషించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రానైట్ సబ్సిడీ రూ. 19 కోట్ల విడుదలకు సంబంధించిప్రభుత్వ ఉత్తర్వులు మంత్రి చేతులమీదుగా గ్రానైట్ వ్యాపారులకు అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు హరినాథ బాబు, యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఉగాది తో కొత్త ఆశలుతెలంగాణ రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ

అక్షర విజేత ఖమ్మం:

తెలంగాణ రాష్ట్రంలో ఉగాది పండుగ కొత్త నందన సంవత్సరం సందర్భంగా ముఖ్యమైన ప్రజా సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేసే నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం నిరుపేదలకు నాణ్యమైన ఆహారం అందించడమే కాకుండా రేషన్ సరఫరాలో అవకతవకలను అడ్డుకునేందుకు కూడా దోహదపడనుంది.

**హుజూర్ నగర్ నుండి ప్రారంభం–**

ఈ సంక్షేమ కార్యక్రమాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వంత నియోజకవర్గం హుజుర్ నగర్‌లో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , ఇతర మంత్రులు హాజరుకానున్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంతోమంది ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

**పేద ప్రజల ఎదురు చూపులకు తెరపడింది:–**

ఎన్నో ఏళ్లుగా రాష్ట్రంలోని ప్రజలు, ముఖ్యంగా నిరుపేదలు, సన్న బియ్యం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ బియ్యం నాణ్యతకు ప్రసిద్ధి చెందిందని, తక్కువ ధరలో అత్యుత్తమ ఆహారంగా ఉపయోగపడుతుందని ప్రజలు నమ్ముతున్నారు. తెలంగాణ ప్రభుత్వం వారి కోరికను నెరవేర్చుతూ ఉగాది పండుగ సందర్భంగా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించడం ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది.

**అవినీతికి అడ్డుకట్ట:–**

రేషన్ పంపిణీ వ్యవస్థలో పలు ఇబ్బందులు, అవకతవకలు చోటుచేసుకుంటున్నాయి. రేషన్ సరుకులను అక్రమంగా వాడుకోవడం, నాణ్యతలో లోపాలు వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టాయి. కానీ ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ద్వారా అలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు:–**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ప్రజలు




ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. వారు తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలోని నిరుపేదల ఆహార భద్రతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనుంది.

**ప్రజల హితంలో ముందుకు:–**

సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత మేలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించుకుంది. సన్న బియ్యం పంపిణీతో పాటు, ఇతర పౌరసరఫరాల మెరుగుదల కోసం మరిన్ని చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ విధంగా, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందుకు రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా అభినందనీయమైనదే. ఇది రేషన్ సద్వినియోగాన్ని పెంపొందించి, లబ్ధిదారులకు నిస్వార్థంగా సహాయం చేసే ఒక పెద్ద ముందడుగు.

# దేవరకొండలో మున్సిపాలిటీ కార్యాలయంలో 30, 31న స్పెషల్ కౌంటర్లు..

అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

దేవరకొండ మున్సిపాలిటీ కార్యాలయంలో ఈనెల 30, 31న స్పెషల్ కౌంటర్ల ద్వారా ఆస్తి పన్ను, నీటి కులాయి పన్నులు చెల్లించుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ సెలవు రోజులలో కూడా తాము అందుబాటులో ఉండి పన్నులను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజుల చెల్లింపులు, పన్నుల వడ్డీల్లో సబ్సిడీని కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



నడికూడ మండల విద్యాశాఖ అధికారి కె హనుమంతరావు

శుక్రవారం రోజున మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల చౌటుపర్తి. మండలం నడికుడ లో పాఠశాల వార్షికోత్సవం మరియు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈసమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోడెం రాజేందర్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నడికుడ మండల విద్యాశాఖ అధికారి కె హనుమంతరావు మరియు %ూ=ుఖ ువా% హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథి మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని,ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అనేక పోటీ పరీక్షలను ఎదుర్కొని నియామకం కాబడ్డ ఉపాధ్యాయులచే బోధన జరుగుతుంది. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు గుణాత్మకమైన విద్య, ఆటలు, సాంస్కృతి కార్యక్రమాలు ,విలువలతో కూడిన విద్యను అందించుటకు నిరంతరం కృషి చేస్తున్నారు. కాబట్టి రాబోయే విద్యా సంవత్సరంలో గ్రామంలోని అందరి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు. పి ఆర్ టి టి ఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాసెస్ తో పాటుగా , %×ఖీూ ఎశ్మీుతీఎ% ద్వారా ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతుంది .రాబోయే విద్యా సంవత్సరంలో అ పాఠశాలలో విద్యార్థులసంఖ్యను పెంపొందించేటందుకు ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు . పిల్లలు స్వయం పరిపాలన దినోత్సవం మరియు అన్యువల్ డే ప్రోగ్రాం లో ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలను మరియు ఆటపాటలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులనుగ్రామ పెద్దలు అభినందించారు..ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గూడెం రమ్య పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. సదానందం ఏం. రామయ్య ఎన్. జగదీష్ , జి. నాగరాజు టి.జయప్రకాష్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు జి శ్రీలత,ఎల్ జయ మరియు గ్రామ పెద్దలు విద్యర్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు -మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు.

అక్షర విజేత ఖమ్మం:



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటా శాంతి, సమృద్ధి, ఆనందాన్ని తెచ్చిపెట్టాలని కోరుకుంటూ, మరోసారి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# దేవరకొండ ఆర్టీసీ డిపోలో పదవీ విరమణ..



అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఇద్దరు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ సూపరింటెండెంట్(ఫైనాన్స్) ఏవీకే. విశ్వనాథం, కండక్టర్ టీ. బాల్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. డీఎం అల్లాడ రమేశ్ బాబు మాట్లాడుతూ.. పదవీ విరమణ సహజమని, వారి సేవలను కొనియాడారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా గడవాలని ఆకాంక్షించారు. అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం...

అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

టీడీపీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని పేదలకు సంక్షేమ పథకాలు లభించాయని టీడీపీ దేవరకొండ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వస్కుల కృష్ణయ్య అన్నారు. శనివారం టీడీపీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దేవరకొండలో టీడీపీ జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పేదవారికి రెండు రూపాయల కిలో బియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత టీడీపీదే అని అన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో... ప్రతిరోజూ పండగే.

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**-రాష్ట్ర ప్రజలకు ఉగాది శు భాకాంక్షలు తెలుపుతూ ప్రకటన.**




అక్షర విజేత ఖమ్మం :

తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిరోజూ పండగ రోజే అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గడిచిన 15 నెలల కాలంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేసిన పాలనపై తెలంగాణ ప్రజలందరూ సంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కావాల్సిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతుందని తెలిపారు. మహిళల కోసం ఆర్టీసీ ఉచిత బస్సు, రూ. 500కే గ్యాస్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు బంధుతో పాటు సన్నాలకు బోనస్ కల్పించిన ఘనత తమదేనన్నారు. ఇళ్లు లేని పేద, మధ్యతరగతి ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా మంజూరు చేస్తూ వస్తున్నామని దీనిపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తాజాగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువకుల ఉపాధి కోసం రాజీవ్ యువవికాస్ పేరుతో రూ. 50వేల నుంచి రూ.4లక్షల రుణం ఇచ్చే పథకాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాల్లోని సుమారు 5లక్షల మందికి పైగా యువతకు ఉ పాధి దొరుకుతుందని వెల్లడించారు. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న 'శ్రీ విశ్వావసు నామ' సంవత్సరంలోనూ ఇదే రకమైన పాలనను కొనసాగిస్తూ తెలంగాణ ప్రజలకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దరిచేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# విశ్వావసు లో విజయాలు సిద్ధించాలి

**-జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శు భాకాంక్షలు**
**-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



అక్షర విజేత సిద్ధిపేట

తెలుగు నూతన సంవత్సరాది విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్ రావు సిద్దిపేట జిల్లా ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు.తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ఈ ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ ఈ ఉగాది మీ కష్టాలకు ముగింపు మీ విజయాలకు ఆరంభం కావాలని కోరుకుంటూ తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ విశ్వా వసునావిశ్వం అంత ఆనందంతో విరిజిల్లాలని ఆకాంక్షించారు. విశ్వా వసు అంటే విశ్వాసం,నమ్మకమని అదిశగా ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ప్రభుత్వాలు నిలుపుకోవాలన్నారు. ఈ సంవత్సరం అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని తెలిపారు.గత పదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాదించి పురోగమనంలోకి వచ్చింది.ఈ పదిహేను నెలల్లో ప్రజా సంక్షేమ రాష్ట్ర అభివృద్ధి పేరు ప్రతిష్ట లు తిరుగోమానం లోకి వచ్చిందన్నారు.తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తో ఈ మండు టెండల్లో చెరువులు.చెక్ డ్యామ్ లు మత్తళ్లు దుంకుతున్నాయ ని. కొంత ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం ధోరణి తో క సాగు నీటి ఇబ్బందులు తలెత్తి రైతులుఆందోళన చెందుతున్నరన్నారు. ఈ యేటా వర్షాలు సమృద్ధిగా కురువాల ని,రైతులు ఆనందం తో పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు.అన్నింటా శుభం జరగాల ని భగవంతుణ్ణి ప్రార్ధించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక బిజెపి దృక్పథం

అక్షర విజేత ఎర్రుపాలెం:

భారతదేశంలో ఏక కాలిక ఎన్నికల సంస్కరణ కార్యచరణ ప్రక్రియలో భాగంగా ఒకే దేశం ఒకే ఎన్నిక భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్ష మేరకు ఎర్రుపాలెం గ్రామ అధ్యక్షుడు బాలయ్య గృహమునందు బిజెపి మండల అధ్యక్షులు నూతక్కి నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని అనంతరం రేమిడిచర్ల గ్రామంలోని బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గరికపాటి పురుషోత్తం గృహ సందర్శన చేసి తదనంతరం ఎర్రుపాలెం లో బాలయ్య గృహంలో విలేకరుల సమావేశంలో నెల్లూరు కోటేశ్వరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ బలమైన వ్యవస్థాగత శక్తిగా బలపడుతుందని ఆ దిశగా ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారన్నారు.దానికి అనుగుణంగా మేము మా పార్టీ సంస్థాగతంగాగ బలోపేతం కావడానికి బూత్ స్థాయినుంచి క్షేత్రస్థాయిలో మా కార్యక్రమాలు ప్రారంభించే దిశగా ప్రజల దగ్గరకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆ ప్రక్రియలో భాగంగా భారత ప్రభుత్వ పథకాలు ఏదైతే అందటం లేదు వాళ్ళకి ఎలా అందజేయాలని ఆ సమస్యల మీద ఎలా పోరాడాలని దృక్పథంతో అనునిత్యం మా కార్యకర్తలు ప్రజలతో మమేకమై వాటికి పరిష్కార మార్గాలను అన్వేషిస్తూనే వచ్చే సంస్థ



గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని స్పష్టం చేశారు కార్యక్రమంలో బిజెపి మధిర కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి సిలివేరు సాంబశివరావు, మండల అధ్యక్షులు నూతక్కి నరసింహారావు,ఖమ్మం జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు,గరికిపాటి పురుషోత్తం,సురేష్, కన్నా రామకృష్ణ, ధారావత్ ప్రేమ కుమార్,రావిలాల అచ్చారావు, పెట్ల గోపాలరావు, కృష్ణారెడ్డి,కత్తి రవి ,కృష్ణారావు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేట బ్రాహ్మణ పరిషత్ లో శనివారం రోజు "ఉగాది ఉత్సవం"

**- విశ్వావసు నామ పంచాంగ శ్రవణం**
**ఉగాది కవి సమ్మే ళనం**
**-కవులకు,కవయిత్రులకు పముఖులకు సన్మానం**
**-హాజరు కానున్న మాజీమంత్రి హరీష్ రావు**
**-సిద్దిపేట ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చిన నిర్వహణ కమిటీ.**



అక్షర విజేత సిద్ధిపేట

విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించు కొని సిద్దిపేట పట్టణం కోటిలింగాలగుడి వెనక ఉన్న బ్రాహ్మణ పరిషత్ సంక్షేమ సదనం భవనం లో "ఉగాది ఉగాది ఉత్సవం ""జరుగుతుందని ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు,శనివారం బ్రాహ్మణ పరిషత్ భవనం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో వేలేటి రాధాకృష్ణ శర్మ, మంగు హరిహరావు, దూస కంటి సత్యనారాయణ,,వేలేటి భాస్కర శర్మ, కలకుంట్ల వెంకట నరసింహా చార్యులు,కలకుంట్ల రంగా చార్యులు,కలకుంట్ల శేషు కుమార్, జక్కాసపురం నాగరాజు శర్మ, బ్రంహోభట్ల నాగరాజు శర్మ, నాగరాజు శర్మ,శనగల శేఖర్ శర్మ,ఒడితెల రమేష్, శాస్త్రుల విజయ్ కుమార్,, గండికోట రాజు తదితరులు మాట్లాడారు. ఉగాది ఆదివారం రోజున సాయంత్రం ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి,సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిధిగా హాజరు అవుతారని తెలిపారు. 4:30కి బ్రాహ్మణ పరిషత్ భవనం లో ఉగాది కవిసమ్మేళనం ప్రారంభం అవుతుందని తెలిపారు. సిద్దిపేట కు చెందిన కవులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు. 6:30 కి పంచాంగ శ్రవణం ప్రారంభం అవుతుందని తెలిపారు.ప్రముఖ గేయ రామాయణ గాధ కథకులు బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహా రామశర్మ, పంచాంగ శ్రవణం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట పేటకు చెందిన వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులకు సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్య అతిధి హరీష్ రావు చేతుల మీదుగా సన్మానం చేస్తారని తెలిపారు. కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్ పర్సన్ మంజుల రాజనర్సు,మాజీ జెడ్పి ఛైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొంటారని తెలిపారు. సిద్దిపేట లో 40 ఏండ్ల క్రితం మాజీ సీఎం కేసీఆర్ దేశం లోనే మొట్ట మొదటి బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని ప్రభుత్వ నిధులతో నిర్మింప జేశారని తెలిపారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సుమారు కోటి రూపాయల నిధులతో పరిషత్ భవనాన్ని ఆధునీకరింపజేశారని తెలిపారు. హరీష్ రావు సూచన మేరకు పరిషత్ భవనం లో ఉగాది ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని సిద్దిపేట పట్టణ ప్రజలు ఈ ఉత్సవానికి హాజరుకావాలని పిలుపు నిచ్చారు.

## దివ్యాంగులకు పై సైకిల్లు, కృత్రిమ అవయవాల పంపిణీ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శనివారం వికలాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్లు, కృత్రిమ కాళ్లు, కృత్రిమ చేతులు, వినికిడి పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ 100 మందికి పైగాగ్ దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఏఎల్ఐఎంసీఓ, బీడీఎల్ వారి సహకారంతో చేయూతనందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## కాగజ్ నగర్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్ లో శనివారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఆనంద్ కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల్లో చైతన్యం నింపిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల సంక్షేమం కోసం ఎనలేని పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని విద్యాధరి స్కూల్ సమీపంలో ఉదయం ఆవులను అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనాలను బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ నాయకులు పట్టుకున్నారు. మాట్లాడుతూ.. ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా పశువులను తరలిస్తున్నారని సమాచారంతో అడ్డగించినట్లు తెలిపారు.

## తెలుగుదేశం 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు




అక్షర విజేత ఎర్రుపాలెం:

తెలుగు ఖ్యాతిని తెలుగు అవునత్యాన్ని దశ దిశలో విశ్వ వ్యాప్తి గావించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు తెలుగుదేశం స్థాపించి నేటికి 43 సంవత్సరాలు అయినందున ఆవిర్భావ వేడుకలను తెలుగుదేశం కార్య నిర్వహణ అధ్యక్షులు దోమందుల సామేలు ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎర్రుపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లోతారక రాముడికి చిత్రపటానికి పూలదండ వేసిజెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పెంచి సంబరాలు జరుపుకున్నారు. పేద బడుగు వర్గాలకు ఓటు హక్కును నేర్పి రాజకీయ చైతన్య నేర్పి రాజకీయ సంక్షేమ ఫలాలు పేదలకు అందే విధంగా కృషిచేసి న ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకేదక్కిందని ఆయన ఉద్బోధించారు. రాబోయే కాలంలో కూడా ఆయన యొక్క ఖ్యాతిని ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీని తెలంగాణలో విస్తృతంగా ప్రచారం చేసి రాజకీయ చైతన్యంగా తెలుగు తమ్ములను పునరుత్తేజలను చేసి చెయ్యెత్తు చేయి కొట్టు తెలుగోడా నీ ఘనమెంత గణ కీర్తి గలవాడు అంటూ కీర్తి ప్రతిష్టలను చాటుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, శివాజీ భాస్కరరావు ,వేముల వెంకటేశ్వరరావు, శీలం నాగిరెడ్డి ,మాజీ మహిళఅధ్యక్షురాలు వాసిరెడ్డి శివకుమారి ,మాజీ సర్పంచి గోసు రామారావు,దేవరకొండ మోహన్ రావు,రాజా, వెంకటేశ్వర్లు, జగన్, కుటుంబరావు,ఎర్రమల కిషోర్ రెడ్డి,కొర్లపాటి శ్రీనివాసరావు, లాలు,గంగారపు కృష్ణారావు, మారాబత్తుల వెంకన్న,బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాదికి నవతరం గ్రూప్ సభ్యులు ఘన సన్మానం



అక్షర విజేత ఎర్రుపాలెంబీ

ఇటీవల మ మధిరబార్ అసోసియేషన్ ఎన్నిక నిర్వహించగా ఎర్రుపాలానికి చెందిన ప్రముఖ న్యాయవాది న్యాయ వ్యవస్థలో తనకంటూ ఒక దృఢ చిత్తం కలిగిన న్యాయకో విధులు గంధం శ్రీనివాసరావును బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా నవతరం గ్రూపు గౌరవ అధ్యక్షులు దోమందుల సామేలు అధ్యక్షులు కోట లోకేష్ ఆధ్వర్యంలో శనివారం శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. అనంతరం గౌరవ అధ్యక్షులు సామెలు మాట్లాడుతూ నిర్భయంగా నిక్కచ్చిగా న్యాయబద్ధంగా మాట్లాడగల వ్యక్తి గంధం శ్రీనివాసరావు అని అందుకే ఆయనను బారు అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా ఎన్ని కాపడ్డారని హర్షం వ్యక్తం చేశారు. ఈ దేశంలో పేదలపై జరుగుతున్న దాడులు వ్యవస్థీకృత ఘోరాలు, పరువు హత్యల పై నిర్భయంగా నిలబడి న్యాయం జరిగేలా వాదనలు వినిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు కోటా లోకేష్ ,ప్రధాన కార్యదర్శి మేకల రమేష్,గౌరవ సభ్యులు సగ్గుర్తి ముత్యాలరావు,మొహంతు బాబు,బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, వెంకన్న, లాలు తదితరులు పాల్గొన్నారు

## అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు




అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురంలో వేంచేయుచున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రనికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. నిత్యార్చనలు చేసి కోరిన మొక్కులు చెల్లించుకున్నారు. మహిళా భక్తులు పొంగలి పొంగించి ప్రసాద్ వితరణగాంచారు .స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం గావించారు. కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీనివాస్, శర్మ ఈవో జగన్మోహన్రావు, ఆలయ పర్యవేక్షకురాలు విజయ కుమారి, సిబ్బంది భక్తులు విరివిగా పాల్గొన్నారు

## పేదవాడికి అండ - తెలుగుదేశం జండా

### -ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



అక్షర విజేత బోనకల్ :

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కటింగ్ చేసి మిఠాయి పంచారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని, పార్టీ ప్రారంభించిన 9 నెలల వ్యవధిలోనే కూడు,గూడు,గుడ్డ. అనే నినాదం తో అధికారం చేపట్టి జనతా వస్త్రాలు, 2రూపాయలు కిలో బియ్యం, పక్కా గృహాలు, మహిళలకు చట్ట సభల్లో రాజకీయ ప్రవేశం, ఆస్థిలో సగభాగం, లాంటి సంస్కరణలతో రాజకీయ రంగంలో చెరగని ముద్ర వేసిన ఏకైక పార్టీగా నిలిచిందని, సంక్షేమాలను ప్రజల కొరకు తీసుకొని వచ్చిన ఘనత ఎన్ టీ ఆర్ సొంతం అని సూర్యచంద్రులు ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందని,కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు భాగం రమేష్, మైనేని రవికుమార్,సాధినేని హనుమంతరావు, కరివేద పిచ్చయ్య, మరీదు బరకయ్య, తూము పురుషోత్తమరావు,వనమా హరిబాబు,గంగుల. శ్రీనివాసరావు, మండిపూడి గోర్కే, తూటిపల్లి శ్రీనివాసరావు , గుడారి వెంకయ్య ఏసు పోగు నాగేశ్వరరావు, బంధం అనిల్ వట్టికొండ నవీన్, యానమద్ది అదయ్య, సంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డుపై పడ్డ వ్యక్తిని కాపాడబోయి వ్యక్తి మృతి

అక్షర విజేత మల్యాల కొండగట్టు





మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు నుండి పంచముఖి మార్గంలో జగిత్యాల్ కరీంనగర్ ప్రధాన రహదారిపై మధుర నరేష్ అనే వ్యక్తి రోడ్డు పైన బైక్ పై నుంచి పడిపోవడంతో అతనిని రక్షించాలని వెనుకాల వస్తున్న మల్యాల మండలం గొర్రెకుండా గ్రామానికి చెందిన వంశీధర్ రావు కాపాడే ప్రయత్నం చేయబోగా పల్లెపు రాజేష్ అనే వ్యక్తి అతివేగంగా వచ్చి వంశీధర్ రావుని ఢీకొట్టగా వంశీధర్ రావు అక్కడ పడిపోయిడు,పల్లె రాజేష్ కూడా అతని బైక్ నుంచి ఎగిరి చెట్లపొదులు పడిపోయాడు, సంఘటన స్థలంలోని స్థానికులు ముగ్గురిని కూడా ప్రభుత్వాసుపత్రికి తరలించగా వంశీధర్ రావు మృతి చెందాడు.మృతుడు వంశీధర్ రావు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## ఉగాది పర్వదినాన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన








**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రితుమ్మల నాగేశ్వరరావు-**

**-జాతీయ రహదారుల నిర్మాణంతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు.**

**-భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ నిమిత్తం 34 కోట్ల నిధులు మంజూరు.**

**-ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా.**

**-ఖమ్మం జిల్లాలో వివిధ అభివృద్ధి పనులపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల.**

అక్షర విజేత ఖమ్మం:

ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుమాట్లాడుతూ– ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు, రైతాంగ సోదరులకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి, మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా, తల్లాడ, పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు, సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని, ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజి ని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా, సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు. కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు.

అమరావతి– భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని,హైదరాబాద్ – ఇల్లెందు – భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం– ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారి నిర్మాణాలకు ప్రణాళికలు చేశామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గిపోతాయని అన్నారు. ఉగాది పర్వదినాన ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఉంటుందని అన్నారు. రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు 3 సంవత్సరాలలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించా మన్నారు. గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు. సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం

**-యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం**

**-హెూంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒక కుటుంబ సభ్యులము, మన కుటుంబం పోలీస్ కుటుంబం**

**-ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ బెట్టింగ్ తెరువు ఎవరు వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు**



అక్షర విజేత సిద్ధిపేట

ఏ ఆర్ అడిషనల్ డీ సీ పీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమ శిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు.హెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, క్రమ శిక్షణ తప్పిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పు డు మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించిరివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాద ని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీ లో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు/ ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ, లేదా సిపి కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు.ఈ దర్బార్ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ బాలకృష్ణ, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సత్య భూపాల్, మరియు సిద్దిపేట హెూంగార్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,ఏఆర్ కానిస్టేబుల్ ప్రవీణ్,హెూంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు నిబంధనల, గురించి అవగాహన కల్పించిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట పట్టణం ఓల్డ్ బస్టాండ్, ముస్తాబాద్ చౌరస్తా ఆటోల పైన ఇష్టం ఉన్నట్లు పేర్లు రాసుకుని మరియు డీజే బాక్సులు, సౌండ్ బాక్స్ లు పెద్దగా పెట్టుచు ఆటోలో కూర్చున్న వారికి మరియు రోడ్డుపై వెళ్లే వారికి ఇబ్బంది కలిగిస్తున్నారని సమాచారం పైన శనివారం రోజు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఇబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆటోల పైన వెనుక భాగంలో ముందు భాగమున రాసిన పిచ్చిపిచ్చి రాతలను తీసివేయాలని అలా రాసిన ఆటోల పైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. డీజే బాక్సులు పెట్టి ప్రయాణికులను ఇబ్బంది పెట్టవద్దని హెచ్చరించారు ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా లేకుండా ఆటోలు నడపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ తప్పకుండా వెంబడి ఉంచు కోవాలని సూచించారు. ఆటోలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేయాలని రోడ్డు కు అడ్డదిడ్డంగా పార్కు చేయవద్దని తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ ఆటోలు నడపవద్దని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ క్రమశిక్షణతో ఆటోను నడిపి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఆటోలో ఎక్కే ఒంటరి మహిళల పై అసభ్యంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి ఆటో డ్రైవర్ క్రమ శిక్షణ మర్యాదతో మాట్లాడి ప్రయాణికుల మన్ననలు పొందాలని తెలిపారు.క్రమశిక్షణగా ఉండే ఆటో డ్రైవర్లను గుర్తించి సంవత్సరానికి ఒకసారి సన్మానించడం జరుగుతుందని తెలిపారు.



# రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ,ఐపిఎస్






**-అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి**

**-ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు**

**-ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి**

**-ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు**

అక్షర విజేత సిద్ధిపేట

ఇసుక, జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.రాయపోల్ పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు.పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకుఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.వి పి ఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పు డల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు.ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.డ్రగ్స్ దాని యొక్క ప్రభావం,సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్,మరియు ఇరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండల కేంద్రంలో ముస్లీం సోదరకులకు ఇఫ్తార్ విందు





అక్షర విజేత తాండూరు

తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలోని గ్రామంలో ముస్లీం సోదరకులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు పవిత్ర రంజాన్ ఉపవాసాల దీక్షల సందర్భంగా వారికి అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకుంటు శుక్రవారం మండల కేంద్రంలోని జమా మజీద్ లో ఎస్, వెంకటేష్ మహరాజ్ కుటుంబసభ్యుల తరఫున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. హిందూ ముస్లిం సోదర భావంతో దీక్షలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి ప్రకారం సామూహిక ప్రార్థనలు చేసి అంతరం హిందూ ముస్లిం సోదర భావంతో ఇఫ్తార్ విందు ఒకరికొకరు కార్జురం, పండ్లు తినిపించికుంటు అందరూ కలిసి భోజనం చేశారు. ఎస్, వెంకటేష్ మహరాజ్ తో పాటు ముస్లిం సోదరులు దీక్షను వదిలారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్, వెంకటేష్ మహరాజ్, యువ నాయకులు రోహిత్ మహరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# గణపురం పిఏసిఎస్ లోకామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం





**-ముఖ్యఅతిథిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర విజేత, గణపురం:

గణపురం మండలంఅంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గణపురంలో కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై సహకార సంఘాల యొక్క ప్రాముఖ్యత, విశిష్టతను తెలుపుతూ గ్రామీణ ప్రజలందరికీ సహకార సంఘాలు అందుబాటులో ఉంటాయని వాటి యొక్క సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకార సంఘాలను మరింత బలోపేతం చేయుటకు ప్రజలందరికీ మరిన్ని సేవలు అందించుటకు అనేక రకాల స్కీములు ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేస్తూ గణపురం సంఘంలో నూతనంగా ఏర్పడినటువంటి కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ప్రజలకు 27 రకాల ఆన్లైన్ సేవలు అందుబాటులో కి రావడం జరిగిందని ఈ కార్యక్రమంలో మండలంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు హాజరైనారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి పీఎం కే ఎస్ ఎస్ వై పథకం విశిష్టతను సదుపాయాలను మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులకు తెలియజేయడం జరిగిందని కొంతమంది సభ్యులు సభ్యత్వం కూడా నమోదు చేసుకోవడం జరిగిందని జిల్లా సహకార అధికారి మాలోతు వాల్యా నాయక్ అన్నారు. మాల్యా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ప్రణాళిక ప్రకారం డిసెంబర్ 2025 వరకు అన్ని రకాల సహకార సంఘ సంస్థలకు ఫాక్స్ ,మత్స్య, చేనేత ,పాడి, స్వయం సహాయక మహిళ సంఘాలు ప్రతినెల ఒక కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు, సంఘాల సభ్యులు హాజరు కావాల్సిందిగా తెలిపారు. డిసెంబర్ 2025నెల కార్యక్రమం లో మంచి పనితీరు కనబరిచిన సంఘాలకు సిబ్బందికి అవార్డులు ప్రధానం చేయబడునని తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి పిఏసిఎస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఏఈఓ, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు హాజరైనారు.

# వెలగొండ 11 కెవి విద్యుత్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

**-వీపనగండ్ల విద్యుత్ ఏఈ భగవంతు నాయక్**



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రం పరిధిలోని వెలగొండ 11 కెవి విద్యుత్ కు ఇతరులు ఎవరైనా అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యుత్ ఏఈ భగవంతు నాయక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలగొండ 11 కెవి విద్యుత్ కి గుర్తుతెలియని వ్యక్తులు గొలుసులు,ఇనుప కడ్డీలు లాంటివి తీగలపై వేసి విద్యుత్తు కు అంతరాయం కలిగించి అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆ వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఈ తెలిపారు. కాబట్టి రైతులకు ఇబ్బంది చేకూర్చకుండా అందరూ సహకరించాలని తెలియజేయడం జరిగింది. వెలగొండ 11 కెవి విద్యుత్ కు అంతరాయం కలిగించే వ్యక్తులను ఎవరన్నా రైతులు గుర్తిస్తే 9440813504 గల నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు అని ఏఈ భగవంతు నాయక్ తెలిపారు.

# టి యు సి ఐ జిల్లా ప్రధమ మహాసభల సందర్భంగా వైరాలో గ్రూప్ మీటింగ్

**-ఎలదండి బాబు కార్యదర్శి టి యు సి ఐ వైరా ఏరియా కమిటీ.**




అక్షర విజేత వైరా:

ఏప్రిల్ 13వ తేదీన వైరాలో కామిశెట్టి కల్యాణ మండపం లో (ఆడెపు రామారావు నగర్) జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ) ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని మార్చి 28న శుక్రవారం వైరాలో కొత్త బస్టాండ్ లో భవన కార్మికులతో గ్రూప్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టియుసిఐ వైరా ఏరియా కమిటీ కార్యదర్శి యలదండి బాబు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన 400 కార్మిక ప్రతినిధులు జిల్లాలో 7 ఏరియా కమిటీలు, 1సింగరేణి బొగ్గుబావి నుండి మహాసభలకు హాజరవుతున్నారని, ఉదయం 10 గంటలకు కార్మిక మహా ప్రదర్శన పట్టణంలో నిర్వహిస్తున్నామని, అనంతరం మహాసభ ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మహాసభల ప్రారంభో ఉపన్యాసం టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం చేస్తారని, ప్రధాన వక్తలుగా టిఐసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎల్ పద్మ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకన్న జి రామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్ రావు, కె శ్రీనివాస్,జిల్లా నాయకులు ఎస్ కె లాల్ మియా,ఏ శరత్, పి రామదాసు, సి వై పుల్లయ్య తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.

# అధిష్టానం మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి.

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే ను గెలిపించుకోవాలని నియోజకవర్గం ప్రజలు ప్రతి ఒక్కరు నిండు మనసుతో ఎదురు చూశారు. సమయం వచ్చింది ఎమ్మెల్యేగా మల్ రెడ్డి రంగారెడ్డి ని ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారు. సంవత్సరంన్నర దాటుతున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వంలో మంత్రిని చేయలేకపోతున్నారు కాబట్టి మల్ రెడ్డి రంగారెడ్డి నిరుత్సాహంగా ఉన్నారు. ఇబ్రహీంపట్నం ప్రజలు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు మంత్రి పదవి ఎప్పుడు అని ఎదురుచూస్తున్న మంత్రి పదవిని ఎందుకు ఇవ్వడం లేదో తెలియక మానసికంగా కృంగిపోతున్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి అయితే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాకుండా రంగారెడ్డి జిల్లా కూడా అభివృద్ధి చెందుతుంది అనే ఆశాభావంతో ఉన్న కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ఇప్పుడైనా తీపి కవరిస్తుంది మంత్రిని చేసి అనే ఆశతో ఉన్నారు. కాబట్టి పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి మంచి నిర్ణయం తీసుకొని మల్ రెడ్డి రంగారెడ్డిని మంత్రిని చేయాలని కోరుచున్నాము ఇది కార్యకర్తల నాయకుల నిండు మనసుతో కోరుకుంటున్నాం. అని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ తెలిపారు.

# ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు

**- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి**



అక్షర విజేత ఖమ్మం:

తెలుగు నూతన సంవత్సరాది (శ్రీ విశ్వావసు నామ సంవత్సరం) ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సామరస్య ధోరణిలో మెలగాలని సూచించే.. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఆరాగిద్దాం, పంచాంగ శ్రవణం విని.. అందుకు తగ్గట్టుగా ఏడాది ప్రణాళికను రచించుకుందాం. అని పేర్కొన్నారు..అన్నీ శుభాలే జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి.. శనివారం ఓ ప్రకటన వెలువడింది.

# నర్సక్కపేట గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం



అక్షర విజేత ఇల్లంతకుంట:

మండలంలోని నర్సక్కపేట గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులను మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఏలేటి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏలేటి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యం తిరుపతి, కార్యదర్శి బెంద్రం మైపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు గొర్రె మహేష్, కీర్తి నరసయ్య,నాయిని మల్లారెడ్డి, ఆసాని మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మల్లయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం మంజూరు.







**-మహిళా సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తూ అండగా నిలబడుతుంది.**

**-మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం.**

**-రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం లో భాగంగా మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు అందిస్తూ అండగా నిలబడుతుందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరునాగరం ఐటీడిఏ కార్యాలయ ఆవరణం లో ఇందిర మహిళల శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంట్లను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్ని ఉపయోగించు కోవాలని మన ప్రాంతంలో ఎలాంటి బిజినెస్ పెడితే అందరికీ ఉపయోగపడు తుందో అలాంటి వాటిని ఎంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్, ఎం పి డి ఓ, ఐటి డి ఏ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నా నియోజకవర్గ ప్రజలందరికీ అండగా ఉంటా ఎమ్మెల్యే జారె



అక్షర విజేత.దమ్మపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించి గండుగులపల్లి సీతారామపురం గ్రామ పంచాయతీలలో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు అందించారు రెడ్యాలపాడు గ్రామంలో మాజీ యంపిపి సోయం ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ప్రస్తుత పరిస్థితిని గమనించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు అనంతరం ముష్టిబండ గ్రామంలో కుందుల ప్రభాకర్-పావని దంపతుల కుమారుడు ప్రణయ్ పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు అదే గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన దాంట్ల శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన ధైర్యంగా ఉండాలని సూచించారు ప్రభుత్వం పరంగా సహాయం అందిస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు,



# వాణి నికేతన్ హైస్కూల్లో ముందస్తుగా ఉగాది రంజాన్ వేడుకలు










అక్షర విజేత ఇల్లంతకుంట:

మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్లో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో శనివారం షెడ్రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ముందస్తు రంజాన్ సందర్భంగా విద్యార్థుల ప్రత్యేక ప్రార్థనలు, ఇఫ్తార్ విందు కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పండుగలు మనుషుల ఆలోచన విధానంలో మార్పులు తీసుకువస్తాయన్నారు. పండుగల గొప్పతనం గురించి విద్యార్థులకు తెలియజేయాలనే లక్ష్యంతో కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, తిరుపతి, సుమంగళి, శోభ, మహాలక్ష్మి, రేఖ, లావణ్య, సునంద, కళ్యాణి, ఉష, రేణుక, జలజ, మౌనిక, స్వాతి, షమీమా, పద్మ, శాంత లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# సి సి రోడ్డు పనులకు భూమి పూజ చేసి, పనులు ప్రారంభించిన బిజెపి నాయకులు



అక్షర విజేత ఇల్లంతకుంట:

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి 1 కోటి 30 లక్షల రూపాయలు నిధులను కేటాయించారు. అందులో భాగంగా శనివారం దాచారం గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, బూత్ అధ్యక్షులు మారవేణి రాజుశ్రీశైలం, కుడుముల శ్రీహరి,సీనియర్ నాయకులు పొన్నం కృష్ణ,భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోల సంతోష్, దాసరి యాదగిరి, ఉప్పుల జీవన్ రెడ్డి,ఎల్లంకి శ్రీనివాస్,రగుడ దేవరాజు, కర్మవేణి,సురేషు, బర్ల శ్రీనివాస్, రమేష్,శేఖర్, మంద పరుశరామ్,ార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# కబ్రస్తా న్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు

**-అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.**

అక్షర విజేత, తాండూరు

తాండూరు లోని సమర్ ఫంక్షన్ హాల్ లో ఈద్గా, కబ్రస్తాన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.షరీఫ్ ఖాన్, యూసఫ్ ఖాన్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ అత్తర్, అబ్దుల్ రహూఫ్, ముస్తఫా టిఆర్ఎస్, నయీమ్ అప్పు అడ్వకేట్ ఫరీద్, సాజిద్ భాయ్,షరీఫ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద పటేల్,సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, రవీందర్, బీర్ కుట్ రఘు, భగవాన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాలు జరగకుండా బావిలా వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేపించిన ఎస్సై శ్రీకాంత్ గౌడ్



మండలములోని పలు గ్రామాల్లో ఉన్న మూల మలుపుల వద్ద రహదారుల్లో ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా ఇల్లంతకుంట మండలములోని పెద్దలింగపూర్,దాచారం గ్రామాల్లో ఉన్న మూలమాలుపుల వద్ద ఉన్న బావి లకు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఆదేశానుసారం హెడ్ కానిస్టేబుల్ బుట్టి రాజేందర్ రహదారిలో ఉన్న బావిల చుట్టూ పెన్సింగ్ ఏర్పాట్లు చెసి ప్రమాదాలు జరగకుండా చేయడం తో దాంతో ప్రజలు,వాహన దారులు సంతోషం వ్యక్తం చేస్తూ పోలీసు శాఖకు ధన్యవాదములు తెలిపారు.



# ప్రభుత్వ భూమినే పట్టా చేయమని అడిగిన కేటుగాడు.

**-20 ఎకరాల ప్రభుత్వ భూమిని పట్టా చేయాలని నకిలీ జర్నలిస్ట్ వేధింపులు.**

**-సాధ్యం కాదని చెప్పినందుకు అధికారులపై తప్పుడు కథనాలు ప్రచురణ.**

**-వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన రెవిన్యూ అధికారులు.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

వెంకటాపూర్ మండలానికి చెందిన గంటారావం పేపర్ రిపోర్టర్ మునిగాల రాజు (అక్రిడెషన్ లేని నకిలీ జర్నలిస్ట్ ) గత కొద్దీ రోజులు గా 20 ఎకరాల ప్రభుత్వ భూమిని పట్టా చేయాలని మమల్ని వేధింపులకు గురిచేస్తున్నాడు. అట్టి భూమిని నేను కొన్నాను, మీరు సర్వే చేసి నాకు తొందరగా పట్టా చేయాలని ఒత్తిడి కి గురి చేస్తున్నాడు. సదురు రిపోర్టర్ ఇచ్చిన దరఖాస్తు మేరకు మేము అట్టి భూమి వద్ద కు వెళ్లి సర్వే చేపట్టగా, అది ప్రభుత్వ భూమి అని తేలింది. ఇది ప్రభుత్వ భూమి, ఇట్టి భూమి ని మేము పట్టా చేయలేమని చెప్పినందుకు గత కొద్దీ రోజులు సదురు రిపోర్టర్ మా కార్యాలయం కి వచ్చి మమల్ని ఇబ్బంది పెడుతూ మా విధులకు ఆటంకం కలిగిస్తున్నాడు. అంతేకాకుండా, నిన్నటి రోజు అనగా మార్చి 26 వ తేదీన మా రెవిన్యూ అధికారులపై తప్పుడు కథనం ప్రచురణ చేసాడు. తప్పని పరిస్థితి లో ఆధారాలతో వెళ్లి వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయటం జరిగింది.



## ప్రభుత్వ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



అక్షర విజేత నర్సింహులపేట

మండలంలోని ముస్లిం సోదరులకు మండల కేంద్రంలోని మస్జిద్ ఏ మహబూబియా, లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో కిన్నెర యాకయ్య, నాయబ్ తహసిల్దార్ సుధాకర్ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్, సీనియర్ నాయకులు అలువాల శ్రీనివాస్, ఏరనాగి రమేష్, గౌని యాదగిరి,ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండాల బిక్షం, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి, దోమల యాదగిరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోన్నం శ్రీకాంత్,....ముస్లిం సోదరులు మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మహబూబ్ ఖాన్, సదర్ జహురుద్దీన్, నాయబ్ సదర్ ఇస్సాకొద్దీన్, మజీద్ ఇమామ్ నహీముద్దీన్, అమీర్ పాషా, సలీం, అమ్జాద్, అన్వర్, మున్వర్, దస్తగిరి, అబ్జలుద్దీన్, నహీంపాష, మై పాషా, మదార్, ఇమ్రాన్, మస్తాన్, సాజిద్, ఇంతియాజ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు



## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం..



అక్షర విజేత నర్సింహులపేట

మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దశ్రు నాయక్, ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం దశ్రు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోర్ బొలి భాషను రాజ్యాంగంలో పొందుపరచాలని రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ, సీనియర్ నాయకులు ఎరనాగి రమేష్, తోట సురేష్, చిర్ర సతీష్, దేవిలాల్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు పొన్నం శ్రీకాంత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

### -మార్కెట్ కమిటీ చైర్మన్ జి, మాధవరెడ్డి

అక్షర విజేత, తాండూరు



తెలుగు లోగిళ్లు సిరిసంపదలతో పచ్చగా ఉండాలని ఆకాంక్ష

నేడు తెలుగు సంవత్సరాది ఉగాది. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి, మాధవరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మన ముంగిళ్ళకు వచ్చిన ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. ఉగాది పండుగ ఈసారి విశ్వావసు అనే గంధర్వుడి పేరిట వచ్చిందని, ఈ ఉగాది పండుగకు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.‘‘జీవితం కష్టసుఖాల సమ్మేళనం. మన ఉగాది పచ్చడిని అందుకు నిదర్శనంగా భావిస్తాం. గత ప్రభుత్వ పాలన కష్టాలమయం కాగా, ఇప్పుడు ప్రజలకు సుఖాలను అందించే మంచి పాలన తెలంగాణలో ప్రజల ముంగిటనకు వచ్చింది. చైత్రమాసపు శోభతో వసంతాన్ని మోసుకువచ్చిన శ్రీ విశ్వావసు నామ ఉగాది తెలుగు లోగిళ్లను సిరిసంపదలతో పచ్చగా ఉంచాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను” అని కాంగ్రెస్ నాయకులు జి,మాధవరెడ్డి వివరించారు.

# రేపాక గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం





అక్షర విజేత ఇల్లంతకుంట:

మండలములోని రేపాక గ్రామంలో శనివారం రోజున పౌర హక్కుల దినోత్సవం గ్రామ పంచాయతీ కార్యాలయం లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ముందుగా కార్యదర్శి ఆధ్వర్యంలో అందరు ప్రతిజ్ఞ చేశారు అనంతరం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజలు వారి వారి సమస్యలు తెలుపలని అధికారులు ప్రజలను కోరగా ప్రజలు ఇప్పటివరకు ఎలాంటి సమస్యలు లేవని చిన్న చిన్న సమస్యలు ఉన్న గ్రామంలోనే పరిష్కారించుకుంటామని అన్నారు, ఈకార్యక్రమం లో రెవెన్యూశాఖ కె రమేష్ జూనియర్ అసిస్టెంట్,పోలీసు శాఖ నుంచి బుట్టి రాజేందర్ హెడ్ కానిస్టేబుల్ తో పాటు ఇతర అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముస్లింల రక్షణ, అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నాం.





### -మా ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యతనిస్తుంది.

### -ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి వర్యులు సీతక్క.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు: ముస్లింల రక్షణ, అభివృద్ధి, సంక్షేమం కొరకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. : శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని మసీద్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మా ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యతనిస్తూ అన్ని మతాల ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ పవిత్ర రంజాన్ మాసం ప్రార్థన లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అల్లా దీవెనలతో మీ జీవితాలు ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరుకుంటున్నాని తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మిత్రులతో కలిసి మసీదులో ప్రార్థనలు చేయటం చాలా ఆనందంగా ఉందని, ఎన్నో ఏళ్లుగా నా గెలుపు లో కుటుంబ సభ్యులుగా వెన్ను వెంటున్న ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటానని అన్నారు. జిల్లాలో ఉపవాసం ఉంటున్న ముస్లిం మిత్రులందరికీ ముందుగా పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు.



ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో అన్ని కులాలు, అన్ని మతాలు అన్నదమ్ముళ్ల కలిసి ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వంభరివై..విశ్వావసువై రా

### -రావమ్మా శ్రీ విశ్వావసు రా

### -జగతి శాంతి కపోతంగా ప్రగతి కాంతి పతాకంగా రా

తెలంగాణ గుమ్మానికి తోరణాలు కట్టి
షడ్రుచుల పచ్చళ్లను నైవేద్యంగా పెట్టి
సేమ్యా పాయసాన్నీ సిద్ధం చేశాం తల్లీ రా..
పాలపిట్టలా రెక్కలు కట్టుకుని వాలు
ఈ నేల మీద ఈ పూల తావి మీద
చెరుకు ముక్కల గడలు తీపి చెక్కర సుడులు
ఇచ్చోటనే నీకోసం తచ్చాడు తున్నాయి.. తల్లీ
చెలిమి తోడ చెలమల్లో నీరుబుకుతూ రా
శ్రమ జీవన వసంతమై తేనెలూరుతూ రా%ౌ
%రావమ్మా..రా.. శ్రీ విశ్వావాసు రా%ౌ
%కుతుబ్ షాహీల కూబ్ సూరత్ ముచ్చట్లు
శాతవాహనుల సమైక్య జీవన అచ్చట్లు
కమణీయ సూఫీ బోధనా ఖిస్తీ
కవుల కళా కారుల మిశ్రమ దోస్తీ.. అబ్బో
ఇక్కడి చరిత్ర చిత్రించిన చిత్రం, ఇక్కడి ధరిత్రి లిఖించిన పత్రం
రావమ్మా.. శ్రీ విశ్వావసూ రా
క్రోధం వీడి మోదం తో రా%ౌ% మోహనంగా రా..
విశ్వకీర్తిని విస్ఫోటిస్తూ రా%ౌ
%భిన్నత్వం మా తత్వం ఏకత్వం మా చిత్తం
రక రకాల పూల బతుకమ్మ వోలె ఏర్చి కూర్చుకున్న బతుకులు మావీ
జీనా యహా..మర్నా యహా
రామ్ రహీమ్ లు భాయీ భాయీ మానవత్వమే అలాయీ బలాయీ
మరువని స్నేహత్వం తరగని ధీరత్వం
ప్రసాదిస్తూ ప్రసరిస్తూ రా.. ప్రబోధిస్తూ రా
ఓ విశ్వావసూ..పన్నెండు నెలల బాసూ%ౌ
%వచ్చే నువ్వైనా.. నిర్మలంగా..నిశ్చలంగా
సస్యశ్యామలంగా.. సమూన్నతంగా..రా..
సమస్త శోభలను అలుము కుంటూ రా..
కర్షక వీరుల పంట తడి, కార్మిక శూరుల కంట తడి
చేనేతన్నల బతుకు ముడి, భగ భగ మండే భానుడి వేడి
కాస్తయినా గమనిస్తూ రావమ్మా..రా..
రాజకీయ రంగుల్నీ.. రారాజుల హంగుల్నీ..పులుముకోకు
సాదాసీదాగా సామన్యుడి పక్షంగా..
విశ్వసుందరంగా రా విశ్వవ్యాప్తమై రా
మనిషికి దూరమవుతున్న మెతుకుల్నీ
మనసుకి దూరమవుతున బతుకుల్నీ
చిరిగిన జీవితాలకు వేసుకుంటున్న అతుకుల్నీ
అర్థం చేసుకునే సహృదయురాలువై రా.
సప్తశ్వరథ మారుడివై సప్త వర్ణాలతో రా%ౌ
%ఈ బహుదూరపు ప్రయాణంలో
తీపి పులుపు కారం ఉప్పు చేదు వగరుగా
షడ్రుచులూ వుంటే వుండనీ చేదు ఒక్కటే మిగల్చకమ్మా%ౌ
%మనిషికీ మనిషికీ మధ్య దూరాలను పెంచేసి
కరచాలనాలను కూడా కాటేసి
మాస్కుల మనుషుల్ని మళ్లీ సృష్టించకు విశ్వా
తారా దిగ్గజాలు తరలి పోయారు
కవి పుంగవులు గగన మెక్కారు
అశ్రునయనాలను మిగిల్చి క్రోధం కదిలిపోతుంది



వచ్చే నువ్వైనా.. చిలుక పలుకువై.. కోయిల రాగమై
ప్రకృతిని ప్రేమిస్తూ రావమ్మా, వికృతిని ద్వేషిస్తూ రావమ్మా
ఆరోగ్యాల దాతవై ఆనందాల విధాతవై
విశ్వ సొబగులను అణువణువూ నింపుతూ రా వమ్మా
సమర శీలివై అక్షర పాళివై కాళివై..
దుర్మార్గాన్ని దునుమాడుతూ శోభాయమానంగా కొంగొత్త అందాలతో
తెలుగు వెలుగుల్ని విరజిమ్ముతూ రా
రావమ్మా రా..నీకు స్వాగతం సుస్వాగతం..